క్లుప్తంగా

దిష్టిబొమ్మల దహనం గర్హనీయం

సత్తుపల్లి: రాహుల్ గాంధీ చేసిన తప్పునకు శిక్ష పడితే జీర్ణించుకోలేని కాంగ్రెస్ శ్రేణులు గగ్గోలు పెట్టడం అవివేకమని, ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేయడం గర్హనీయమని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ శిక్ష విషయంలో మోదీ ప్రభుత్వానికి, బీజేపీకి సంబంధం లేదనే విషయాన్ని కాంగ్రెస్ శ్రేణులు గుర్తించాలని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణులు మాను కోవాలని, ఉనికిని కాపాడుకోవడం కోసమే ఈ నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శిం చారు.

మహిళా క్రికెటర్లకు సన్మానం

కల్లూరు రూరల్: నేపాల్ క్రికెట్ ఫౌండేషన్ ఆధ్వర్యాన జరగనున్న మహిళా టీ–20 క్రికెట్ టోర్నీకి కల్లూరు మండలంలోని కొర్లగూడెంకు చెందిన చాట్ల మమత, కూసుమంచి మండలం గంగబండ తండాకు చెందిన వడిత్య వినోద్ ఎంపికయ్యారు. కల్లూరులో శనివారం జరిగిన కార్యక్రమంలో వీరిని ఎమ్మెల్యే సండ్ర వెంక టవీరయ్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

మధిర: ఖమ్మం పట్టణంలోని టీటీడీసీలో ఆదివారం ఉదయం 10 గంటలకు బీఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ తెలిపారు. శనివారం ఆయన మధిరలో విలేక రులతో మాట్లాడుతూ... సంఘం సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు అంబేద్కర్ భావ జాలం కలిగిన మేధావులు ప్రధాన వక్తలుగా హాజరవుతున్నారన్నారు.

ఉచిత వైద్యశిబిరం

మధిర: మధిర బోడేపూడి సేవా సమితి ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక సీపీఎం కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనంలో నిర్వ హించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిం చారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర సింహారావు, మండల కార్యదర్శి మందా సైదు లు, వైరా ఐద్వా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, శివన్నారాయణ, అబ్దుల్, పడకంటి మురళి, తేలప్రోలు రాధాకృష్ణ, అనుముల భాస్కరరావు, సాంబయ్య పాల్గొన్నారు.

నేడు వైద్య, రక్తదానం శిబిరం

కల్లూరు: కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం లిటిల్‌ఫ్ల వర్ చర్చిలో ఉదయం 9 గంటలకు ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరు పరిసర ప్రాం తాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఎర్రుపాలెం: మండలంలోని లక్ష్మీపురం గ్రామం లో శనివారం ఈజీఎస్‌కి చెందిన రూ.5లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు సర్పంచ్ శీలం రాధమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో జీపీ భవన నిర్మాణ దాత ఎన్ఆర్ఐ వెన్నపూస శ్రీనివాసరెడ్డి, స్థల దాత వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, తదితరులున్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

మధిర: అన్నిదానాల కంటే అన్నదానం గొప్ప దని ఆర్యవైశ్య సంఘం నాయకులు కపిల వాయి జగన్‌మోహన్‌రావు, గొండేల సూర్యప్ర కాష్‌రావు అన్నారు. శనివారం వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద దాతల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్న దానాన్ని ప్రారంభించారు. బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానాన్ని ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గంగవరపు వీరారెడ్డి ప్రారంభించారు.

కేసు నమోదు

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన గురిజాల శాంతమ్మ కుమా రుడు వెంకటరత్నం ఈ ఏడాది జనవరి 26న అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతని మృతి అనంతరం ఆస్తి విషయంతో పాటు దళితబం ధు యూనిట్ విషయమై మొండితోక నాగ రాజుకు శాంతమ్మ మధ్య కొన్ని రోజులుగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ విషయమై శాంతమ్మపై మొండితోక నాగరాజుతో పాటు మరో 14 మంది శనివారం దాడి చేశారు. శాంతమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై పాదిల వెంకన్న కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పన్ను వసూళ్లలో టాప్!

జిల్లాలోనే కల్లూరు మండలం మొదటిస్థానం

- మండలంలో 31 జీపీలకు 17 పంచాయతీల్లో వందశాతం పూర్తి
- ప్రజలకు మెరుగైన వసతులే కారణం



వందశాతం పన్నులు చేసిన బత్తులపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం

దేశానికి పల్లెలు పట్టుగొమ్మలు అని గాంధీజీ చెప్పిన మాటలను నిజం చేసేలా ప్రభుత్వం ప్రతీ నెలా పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ప్రగతికి బాటలు వేసింది. ఈ క్రమంలో ఏటా లక్ష్యం మేరా పన్నులు వసూలు చేస్తే గ్రామాభివృద్ధికి మరింత చురుగ్గా సాగుతుంది. నూతన పంచాయ తీరాజ్ చట్ట ప్రకారం నూటికి నూరుశాతం పన్నులు వసూలు చేసేందుకు ఎంపీడీఓ, ఎంపీఓలతో పాటు సర్పంచ్, పంచాయతీ కార్యద ర్శి, సిబ్బంది కృషి చేయాల్సిందే. ఇందులో కల్లూరు మండల అధికారులు, ప్రజాప్రతినిధు లు సఫలీకృతులవుతున్నారు.

కల్లూరు రూరల్: ఇంటి పన్ను వసూళ్లలో జిల్లాలోనే కల్లూరు మండలం మొదటి స్థానంలో నిలిచింది. మండలంలో 2022 – 23 సంవత్సరానికి గాను ఇంటి పన్నుల డిమాండ్ 1.27 కోట్లు ఉండగా ఇప్పటి వరకు 1.16 కోట్లు వసూలయ్యాయి. కల్లూరు మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు గాను 17 గ్రామ పంచాయతీలు నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలయ్యాయి. మండలంలోని బత్తుల పల్లి, క్రిష్టయ్య బంజర, తూర్పు లోకారం, పడమర లోకవరం, లక్ష్మీపురం, కొర్లగూడెం, నారాయణపురం, ఓబులరావు బంజరు, పాయపూర్, హన్మ తాండ, రఘునాథ బంజర గ్రామ పంచాయతీల్లో నూటికి నూరుశాతం వసూలయ్యాయి. ఇక కప్పల బంధం, మర్లపాడు, వెంకటాపురం, ఎర్రబంజరు, పేరువంచ, మగ్గు వెంకటాపురం, చంద్రుపట్ల, ఎర్ర బోయినపల్లి, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, చెన్నూరు, వెన్నవెల్లి తదితర పంచాయతీల్లో 94శాతం మేరా ఇంటి పన్నులు వసూలు కావడం విశేషం. కాగా, రూ.10 లక్షల మేరా పన్నులు వసూ లు చేసిన మండలంగా కల్లూరు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించింది. జిల్లాలో ఇంటి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో కల్లూరు నిలవగా.. రెండు, మూడు స్థానాల్లో ఎర్రుపాలెం, తల్లాడ మండలాలు నిలిచాయి. రాష్ట్రంలోనే పెద్దదైన కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో 96 శాతం ఇంటి పన్నులు వసూలు చేయడం విశేషం.

అందరి సహకారంతోనే..



మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వంద శాతం చెల్లించారు. మిగిలిన గ్రామాల్లోనూ వంద శాతం పూర్తిచేస్తాం. మండల వ్యాప్తంగా 96 శాతం పన్ను సర్పంచ్‌లు, ఉద్యోగుల కృషితో వసూలు చేశాం. అందరి సహకారంతోనే పన్నుల వసూళ్లలో జిల్లాలోనే కల్లూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచింది.

– వీరస్వామి, ఎంపీఓ, కల్లూరు

వందశాతం పూర్తి చేశాం



గ్రామస్తుల సహకారం, ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. వసతులు సమకూరుతుండడంతో గ్రామస్తులు స్వతహాగా ఇంటి పన్నులు కట్టడంతో నూరు శాతం వసూలయ్యాయి. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తూ పన్ను వసూలు చేశారు.

– బైరెడ్డి నర్సింహారెడ్డి, సర్పంచ్, కొరట్లగూడెం

ముగిసిన కోటమైసమ్మ బ్రహ్మోత్సవాలు



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

కారేపల్లి: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీకోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా సింగరేణి మర్చంట్ అసోషియేషన్ ఇల్లెందు ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వేణుగోపాలాచార్యులు, పర్సా ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, విజయలక్ష్మి, పాండు రంగారావు, ఉదయశ్రీ, అర్వపల్లి రాధాకృష్ణ, విజయలక్ష్మి, తాటిపల్లి సుబ్బారావు, కల్పన, అర్చకులు కొత్తలంక కైలాస శర్మ, సర్పంచ్ బాణోతు బన్సీలాల్, ఎంపీటీసీ మూడ్ జ్యోతి, సిబ్బంది మోహన్, పర్సా సాయి, గణితి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడిగా మాధవరావు



నియామకపత్రం అందజేస్తున్న శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడిగా చిల్లపల్లి మాధవరావు నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షుడు దుస్సా వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణాధ్యక్షుడిగా మాధవరావును ప్రకటించి నియామకపత్రం అందజేశారు. అలాగే, పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాయల కోటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శిగా వీరివాడ నాగభూషణం, మండల కార్యదర్శిగా పరాంకుశం భాస్కర్‌రావును నియమిస్తున్నట్లు తెలిపారు. తిన్నవల్లి రంగారావు, రామకృష్ణ, పామర్తి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సాయిశేషు, నంగునూరి వసంత్‌కుమార్, వంగా సుభాష్‌గౌడ్, బజ్జూరి గోపీ, చెక్కిలాల వంశీ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల నిరసన

సత్తుపల్లిటౌన్: పెన్షనర్ల అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం సత్తుపల్లిలో సంఘం అధ్యక్షుడు కె.వైకుంఠరావు ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. పద్మారావు, దుస్సా వెంకటేశ్వర్లు, సాయి, లక్ష్మినారాయణ, గంగాధర్‌రాజు, నారాయణ, నాగేశ్వరరావు, నబి, అమీరుద్దీన్, జానకిరామయ్య, వరప్రసాద్ రెడ్డి, వెంకట్రావ్, రామారావు, వెంకటేశ్వర్లు, గురునాథం, కృష్ణమూర్తి, మల్లయ్య, హరిచంద్రనాయర్, సత్యనారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

డాన్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి డివిజన్ తెలంగాణ డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెరుకుపల్లి అటవీ ప్రాంతంలో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మట్టా దయానంద్, విజయ్‌కుమార్, రాఘమయి దంపతులు, రంగపురి వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు కిన్నెర రమణి, తమ్మిశెట్టి గణేష్‌బాబు, రాధాకృష్ణ, యనమాల అజయ్, మౌనిక, వరలక్ష్మి, అశ్విని, మనోజ్, జానకి పాల్గొన్నారు.

కౌలు రైతులకు పరిహారం హర్షణీయం

వైరా: పంట నష్టపోయిన రైతులతో పాటు కౌలు రైతులకూ సాయం చేయడానికి సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడంపై తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరాలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ రైతులతో పాటు కౌలు రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో చలపతిరావు, సమత, నరసయ్య, రామకృష్ణ, నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు,.

సరువుల ఊరేగింపు

సత్తుపల్లిటౌన్: అయ్యగారిపేట పెద్దమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం అటవి నుంచి సరువులు తీసుకొని పట్టణంలో ఊరేగింపుగా ఆలయానికి చేర్చారు. ఈ సందర్భంగా సరువులకు భక్తులు పూజలు చేశారు. ఆదివారం నిప్పులగుండ ప్రవేశం, అమ్మవారి గద్దె అధిష్టించనున్నారని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్ భవాని, నర్సింహారావు, కాశిన రాజులు, వెంకటేశ్వరరావు, పుల్లారావు, శ్రీను, కృష్ణ, సత్యనారాయణ

మాట్లాడే అవకాశం ఇవ్వలేదు..

మధిర: మధిరలో శనివారం జరిగిన సభలో తనకు మాట్లాడే అవకాశం లేదని బీఆర్ఎస్ నాయకుడు బొమ్మెర రామ్మూర్తి ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుడికి మధిరలో లాఠీ దెబ్బలు తిన్న తాను జైలుకు వెళ్లొచ్చానని, అందరినీ కలుపుకుని వెళ్లాలనే నేతలు మాట్లాడే అవకాశం ఎందుకు ఇవ్వలేదని ఆయన ఓ ప్రకటనలో ప్రశ్నించారు.

సమస్యలు పరిష్కరించండి

కల్లూరు రూరల్: గ్రామాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కల్లూరు ఎంపీపీ బీరవెల్లి రఘు కోరారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. పలు శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

నేలవాలిన మొక్కజొన్న



నేలమట్టమైన మొక్కజొన్న

ఎర్రుపాలెం: మండలంలోని కంద్రిక, బంజర, జమలాపురం తదితర గ్రామాల్లో శనివారం సాయంత్రం పెనుగాలులతో పడిన వర్షానికి గ్రామంలోని చెందిన మొక్కజొన్న పంట నేలరాలింది. ఆరబోసిన మొక్కజొన్నలు తడిసిపోయాయి. చేతికొచ్చిన పంట అకాల వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారులు పరిశీలించి తమకు పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.

రామాలయంలో పొంగులేటి పూజలు



పూజలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పెనుబల్లి: మండల పరిధిలోని యడ్లబంజర్ రామాలయంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యడ్లబంజర్ గ్రామంలో ఇటీవల రెండు రామాలయాలు ప్రతిష్ఠ నిర్వహించగా పొంగులేటి ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, నాయకులు సోమరాజు సీతారామారావు, యడ్ల సుబ్బారావు, గోపిశెట్టి సుబ్బారావు, టీవీ రామారావు, యడ్ల వెంకటేశ్వరరావు, సుమంత్, రాము ఉన్నారు.

నాగభూషణంకు నివాళి



నివాళులర్పిస్తున్న వెంకట పుల్లయ్య

కల్లూరు: రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి పట్టణానికి చెందిన బుద్ధాల నాగభూషణం ఇటీవల మృతిచెందగా శనివారం ఆయన సంస్మరణ దినంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సత్తుపల్లి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్కినేని చిన జోగారావు, గడల లక్ష్మణరావు, ఎండీ మౌలాలి, ఆలేటి అప్పారావు, రామవరపు ప్రసాద్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య, మండలాధ్యక్షుడు వేల్పుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కడియాల ప్రాన్సిస్, కోశాధికారి సముద్రాల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

'పల్లెప్రగతితో పంచాయతీల అభివృద్ధి

- గ్రామ పంచాయతీలకు జాతీయ అవార్డులు



బోనకల్: సర్పంచ్ సైదానాయక్‌కు అవార్డు అందజేస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్



కల్లూరురూరల్: పంచాయతీ కార్యదర్శికి అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ: అవార్డులు పొందిన పంచాయతీ పాలకవర్గాలతో ఎమ్మెల్యే సండ్ర

కల్లూరురూరల్: పల్లె ప్రగతిలో గ్రామ పంచాయతీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాయని జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు అనేక అవార్డులు వచ్చాయని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కల్లూరులో శనివారం వివిధ అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించిన సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా 19మంది లబ్ధిదారులకు 19 లక్షలు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఇస్మాయిల్, బీఆర్ఎస్ అధ్యక్షుడు పాలెపు రామారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని బోనకల్, చిరునోముల గ్రామ పంచాయతీలకు అవార్డు, ప్రశంసా పత్రాలను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ వీపీ గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ అందజేశారు. మౌలిక వసతుల కల్పనలో బోనకల్ గ్రామ పంచాయతీ, మెరుగైన జీవనోపాధి కల్పనలో చిరునోముల అవార్డులకు ఎంపికయ్యాయి.

వేంసూరు: మండల పరిధిలోని భరిణిపాడు పంచాయతీకి జిల్లా స్థాయి అవార్డు దక్కింది. ఈమేరకు కలెక్టర్ గౌతమ్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగల కమలరాజు చేతుల మీదుగా సర్పంచ్ మందపాటి సునీత వెంకటరెడ్డి, కార్యదర్శి మోహన్‌బాబులు మెమెంటో, సర్టిఫికెట్ అందుకున్నారు.

తల్లాడ: మండలంలోని 17 పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు జాతీయ పంచాయతీ అవార్డుల వచ్చాయి. వీరిని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా వారిని శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రం, మెమెంటోలు అందజేశారు. ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, ఎంపీడీఓ బి.రవీంద్రరెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, రైతు బంధు మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన

వైరారూరల్: ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగంచుకుని సురక్షిత ప్రయాణాలతో గమ్యాలకు చేరాలని మధిర డిపో మేనేజర్ ఎస్.దేవదానం అన్నారు. మండలంలోని తాటిపూడి పంచాయతీ శివారు గ్రామమైన జింకలగూడెంలో శనివారం ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాలను రూ.116తో బుక్ చేసుకుంటే ఆర్టీసీ బస్సుల ద్వారా ఇంటికి పంపించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు జానీ, కె.వీ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గోలో కల్యాణ తలంబ్రాలు

పెనుబల్లి : ఆర్టీసీ కార్గోలో భద్రాద్రి సీతారామ చంద్రస్వామి ముత్యాల తలంబ్రాలు ఇంటి వద్దకే సరఫరా చేస్తున్నట్టు సత్తుపల్లి డిపో కార్గో ఎగ్జిక్యూటివ్ మునీర్ పాషా తెలిపారు. శనివారం వియంబంజర్ బస్టాండ్ ఆవరణలో కార్గో ద్వారా ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కేంద్రాన్ని ప్రారంభించి రూ.116లకే భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు భక్తుల ఇంటింకి అందించబడతాయని, కావాల్సిన వారు బస్టాండ్ ఆవరణలో సిబ్బంది వై.నరసింహారావు 6304000439కు సంప్రదించాలని కోరారు.

వర్గీకరణకు ఉద్యమించాలి

చింతకాని: ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సునిల్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల సంగ్రామ పాదయాత్ర శనివారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ గుండ్ల రాంబాబు, కనకపూడి శ్రీను, కోటి, రాజేష్, కోటయ్య, యాకోబు, వెంకటేష్ పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

కల్లూరు: సీతారామ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం మహిళా రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డీఓ సీహెచ్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని అధికారులు రెండేళ్లుగా చెబుతున్నారని, ఇంత వరకు పరిహారం ఇవ్వలేదన్నారు. పార్టీ డివిజన్ కార్యదర్శి ఎ.వెంకన్న, మండల కార్యదర్శి తాటి రాజు, నాయకులు గంటా శ్రీను, కల్లూరు పట్టణ కార్యదర్శి జె.మల్యాద్రి, ఖమ్మంపాటి పుల్లారావు, మహిళా రైతులు పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు పంపిణీ

సత్తుపల్లి: యువసేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు శనివారం గ్రాండ్ మాలాలీ సహకారంతో పరీక్ష ప్యాడ్లు అందించారు. యువసేవ సమితి వ్యవస్థాపకుడు జొన్నలగడ్డ రాజు, ఉపాధ్యక్షుడు దుగ్గిరాల నరేష్‌కుమార్‌నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ప్రిన్స్, సాయికుమార్ పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని మేడేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ తరుపున శనివారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని: మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిట్టిమోదు సైదులు కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ శనివారం పరామర్శించారు. సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు, లింగయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

ఏన్కూరు: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రికార్డుల నిర్వహణ పక్కాగా చేపట్టాలని నేషనల్ క్వాలిటీ కంట్రోల్ ఇన్సూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్‌క్యూఏఎస్) కేంద్ర బృంద సభ్యులు సూచించారు. ఏన్కూరు పీహెచ్‌సీలో రెండో రోజైన శనివారం పరిశీలించిన డాక్టర్ రతన్ బాలచంద్రన్, డాక్టర్ సంధ్య పాపానిజ బృందం వైద్యులు, నర్సులకు పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు రాములు, అల్తాఫ్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కొణిజర్ల: ప్రస్తుతం ఒంటి పూట బడులు జరుగుతున్న నేపథ్యంలో పిల్లలు ఈతలకు పోకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జె.శంకరరావు సూచించారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. నంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడపొద్దని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రం



వైరా: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



సత్తుపల్లి: మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..



కారేపల్లిలో..

వైరా: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు పెట్టి ఆయన సభ్యత్వ రద్దు కు సిఫారసు చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం వైరాలో పీసీసీ సభ్యుడు మాళోత్ రాందాస్ నాయక్ నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ దీక్షలకు సంఘీభావం ప్రకటించి దీక్షలలో బైఠాయించారు.

రాహుల్ గాంధీకి భయపడుతున్న బీజేపీ

సత్తుపల్లి: రాహుల్ గాంధీని చూసి బీజేపీ ప్రభుత్వం భయపడుతుందని, అందుకే పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేసిందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక బస్టాండ్ రింగ్ సెంటర్‌లో శనివారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మలను కాంగ్రెస్ శ్రేణులు వేర్వేరుగా దహనం చేశారు. పీసీసీ మెంబర్ బైరెడ్డి మనోహర్‌రెడ్డి, సాల్మన్‌రాజు, శివవేణు, గోళ్ల అప్పారావు, సోమిరెడ్డి, కాలం కృష్ణ, రాయల కోటేశ్వరరావు, అబ్బూరి సత్యం పాల్గొన్నారు. అదేవిధంగా పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రావి నాగేశ్వరరావు, రామిశెట్టి సుబ్బారావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఐ.కృష్ణ, ఫజల్, కాంతారావు పాల్గొన్నారు.

కారేపల్లి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, నాయకులు ముస్తఫా, పోలగాని శ్రీనివాసరావు, ధరావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, వాంకుడోతు గోపాల్‌నాయక్, ఛాయాదేవి, వెంకటేశ్వర్లు, బాణోతు రవి, వాంకుడోతు రవి తదితరులు పాల్గొన్నారు.